# Press Coverage of

# NAARM 46th Foundation Day celebrations

# Sept.1, 2021

BusinessLine



Agri Business

AGRI RESEARCH

## ICAR urges researchers to take up inter-institutional collaborative projects

Our Bureau | Hyderabad | Updated on September 02, 2021

Agri-technology park, herbal garden developed by agricultural research body inaugurated

The Indian Council of Agricultural Research (ICAR) has asked research and resource managers at the National Agricultural Research and Education System (NARES) to take up inter-institutional collaborative projects for effective utilisation of resources.

Addressing a meeting held here on Wednesday to mark the 46th Foundation Day of the National Academy of Agricultural Research Management, Deputy Director-General, Education, R C Aggarwal, said team work was crucial for organisational success.

SUBSCRIBER EXCLUSIVE

Economy
DATA FOCUS
Weak consumption in Q1 and high-speed indicato...

Pulse
A silent epidemic brews, during the pandemic

He said the World Bank has appreciated the National Agricultural Higher Education Project (NAHEP), which is being implemented jointly by ICAR institutes and State Agriculture Universities. The project is funded by the World Bank.

He inaugurated an agri-technology park and herbal garden developed by the NAARM.

The ICAR DDG presented awards to farmers, employees of the NAARM, start-ups and journalists for their contribution to the primary sector.

Published on September 01, 2021

ABN ఆంధ్రజ్యోతి

HYDERABAD

# వ్యవసాయ శాస్త్రవేత్తలకు కేరాఫ్ నార్మ్

**● నేడు 46వ వ్యవస్థాపక దినోత్సవం**



రాజేంద్రనగర్‌లోని నార్మ్ పరిపాలనా కార్యాలయం

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):** వ్యవసాయ శాస్త్రవేత్తలకు కేరాఫ్‌గా రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్) నిలిచింది. దేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలకు, వ్యవసాయ రంగంలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారికి పలు రకాల శిక్షణ ఇస్తూ వ్యవసాయ రంగాభివృద్ధికి బాటలు వేస్తోంది. నార్మ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు నాయకత్వంలో వ్యవసాయ విద్య, పరిశోధన, నిర్వహణ రంగాల్లో ఎంతో ప్రగతి సాధిస్తున్నారు. ఈ సంస్థ ఇప్పటి వరకు 111 ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీసెస్(ఫోకార్స్)లను నిర్వహించి 6,704 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలకు శిక్షణ ఇచ్చింది. ఓరియంటేషన్ కోర్సెస్ ఆన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్‌ల ద్వారా 22 శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి 915 మందిని తీర్చిదిద్దింది. ఫౌండేషన్ కోర్స్ ఫర్ ఫ్యాకల్టీ ఆఫ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీస్ ద్వారా 8 శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి 564 మందిని వ్యవసాయ రంగాభివృద్ధిలో తీర్చిదిద్దింది. ఫౌండేషన్ కోర్స్ ఫర్ న్యూలీ రిక్రూటెడ్ ఏఓస్, ఎఫ్ఓస్‌లకు ఆరు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసి 129 మందిని తీర్చిదిద్దారు. ఇప్పటి వరకు 1,665 శిక్షణ కార్యక్రమాలను చేపట్టి 63,734 మందిని తీర్చిదిద్దారు. సెప్టెంబర్ 1న జరగనున్న నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్యఅతిథిగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్(అగ్రికల్చర్ ఎడ్యుకేషన్) డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా ఐసీఏఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్(హెచ్ఆర్‌డీ) డాక్టర్ సీమా జగ్గీ హాజరు కానున్నారు. కార్యక్రమానికి నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు అధ్యక్షత వహించనున్నారు. నార్మ్ ఫౌండేషన్ లెక్చర్‌ను భారత్ బయోటెక్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ఎల్లా ఇవ్వనున్నారు.

**Andhra Jyothi**

# ఎగుమతికి గిరాకీ ఉన్న పంటలే పండించాలి

- విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టిపెట్టాలి
- ఆవిష్కరణలతోనే అభివృద్ధి
- వ్యవసాయ పట్టాతో పాటు విద్యార్థులకు నైపుణ్యం అవసరం
- నార్మ్ వ్యవస్థాపక దినోత్సవ సమావేశంలో డాక్టర్ కృష్ణ ఎల్ల

**ఈనాడు, హైదరాబాద్:** విదేశాల్లో డిమాండు ఉండి ఎగుమతికి అవకాశమున్న పంటలను మన దేశంలో అధికంగా పండించాలని భారత్ బయోటెక్ సీఎండీ డాక్టర్ కృష్ణ ఎల్ల సూచించారు. ఉదాహరణకు దానిమ్మ, జామ పండ్లను అమెరికా, ఐరోపా ప్రజలు తింటారని, ఇలాంటివాటిని ఎక్కువగా పండిస్తే ఎగుమతులు పెరుగుతాయన్నారు. అలాగే పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసి అధిక ఆదాయం పొందే మార్కెటింగ్ మెలకువలు పెంచుకోవడం అవసరమని పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని 'జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణ సంస్థ' (నార్మ్) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

- వ్యవసాయ డిగ్రీ అనేది బహుళ లక్ష్యాలున్న డిగ్రీ. పట్టా ఉంటే సరిపోదు, నైపుణ్యం ఉండాలి. అమెరికా, చైనాల్లో సైన్స్ పరిజ్ఞానంతో పాటు నైపుణ్యం ఉంది. మన విద్యార్థులకు మంచి పరిజ్ఞానం ఉంది. కానీ నైపుణ్యం తక్కువ. ఐటీ, పోలీసు, ఐఏఎస్ సర్వీసుల్లోనూ ఎక్కువ మంది వ్యవసాయ పట్టభద్రులున్నారు.
- ప్రపంచ జనాభా పెరుగుతోంది. ఆహార కొరత ఏర్పడుతోంది. ఆవిష్కరణల్లో భారత్ 48వ ర్యాంకులో ఉంది. రాబోయే 10 ఏళ్లలో ఆవిష్కరణలు చేసే వారే అభివృద్ధి చెందుతారు. భారతీయ కుటుంబాలు పిల్లలకు విద్య, ఉద్యోగం ముఖ్యం అంటున్నాయి. కానీ ఇన్నోవేషన్స్ వైపు వారిని మళ్లించాలి.
- మనదేశంలో పంటల దిగుబడులు ఎక్కువగా ఉన్నాయి. కానీ ఉత్పాదకత చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు ధాన్యం దిగుబడిలో ప్రపంచంలో 2వ స్థానంలో ఉన్నాం. కానీ ఉత్పాదకత (ఎకరానికి ఎంత పండుతోంది?) అనే విషయంలో 54వ ర్యాంకులో ఉన్నాం.
- వంటనూనెలు మనదేశంలో తక్కువగా ఉన్నాయి. ఒకప్పుడు కొబ్బరి నూనె మంచిది కాదని హార్వర్డ్ వర్సిటీ కూడా చెప్పింది. దానిని నిత్యం వంటల్లో వాడే కేరళ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారు. ఇప్పుడు అది మంచిదని ఐరోపా కూడా చెబుతోంది. మునక్కాయలు అద్భుత ఆహారమని అమెరికా, ఐరోపాల్లో చెబుతున్నారు. గోంగూర పచ్చడి రక్తపోటును తగ్గిస్తుంది. వీటి చుట్టూ సైన్స్ పెరగలేదు. అశ్వగంధను అమెరికా ఎప్పుడూ పెంచలేదు. కానీ అశ్వగంధ ఉత్పత్తులను అమెరికాలోని మిడ్ వెస్ట్ రాష్ట్రాలు ఎగుమతి చేస్తున్నాయి.
- కర్ణాటకలోని కోలార్ జిల్లాలో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు. ఆ జిల్లాలో పాడి, పంటలతో మిశ్రమ సేద్యం చేయడమే అందుకు కారణం. అవి లేని ఇతర జిల్లాల్లో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.
- మన పంటల దిగుబడిలో 20 శాతాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తే ఇక్కడ కూడా ధరలు పెరిగి రైతులకు అధిక ఆదాయం వస్తుంది.

> మన రైతులు పండించే పంటలకు బ్రాండ్ విలువ పెంచాలి. ఉదాహరణకు మనదేశంలో పండే ఆవాలను కెనడా దిగుమతి చేసుకుని వాటితోనే కెనోలా అనే పేరుతో నూనె ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేస్తోంది. అదే నూనెను కెనడా నుంచి మన దేశంలోకి తెచ్చుకుంటున్నాం. బ్రాండ్ సృష్టించడం ద్వారా ఆ దేశం ఆదాయం పొందుతోంది. ఇలా మన పంటలకు ఒక బ్రాండ్ సృష్టించి మనమే ప్రపంచ మార్కెట్లోకి తీసుకెళ్లాలి.

## కొవాగ్జిన్‌కు త్వరలో డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు

కొవాగ్జిన్ టీకాకు త్వరలో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తింపు రాబోతోందని డాక్టర్ కృష్ణ ఎల్ల చెప్పారు. ఐసీఏఆర్- నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 'ఇన్నోవేషన్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో పాల్గొన్న ఆయన ఈ విషయం వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తింపు త్వరలోనే వస్తుందని చెప్పారు. '2-3 వారాల్లో డబ్ల్యూహెచ్‌ఓ గుర్తింపు రావచ్చు, దానిపై మేం పనిచేస్తున్నాం' అన్నారు. టీకాలపై అంతర్జాతీయంగా ఎన్నో రాజకీయాలు ఉంటాయని, వివిధ దేశాలు తమ టీకాలే ప్రపంచం అంతా వాడాలనే ఆలోచన చేస్తాయని పేర్కొన్నారు.



ఆన్‌లైన్ సమావేశంలో డాక్టర్ కృష్ణ ఎల్ల

### శాస్త్రీయ ఆధారాలతోనే కొత్త బ్రాండ్లు

ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ త్రిలోచన్ మహాపాత్ర మాట్లాడుతూ 'ఆధునిక ఇన్నోవేటివ్ ఇండియా'కు భారత్ బయోటెక్ ఉదాహరణ అన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలు ఉంటే విలువ ఆధారిత ఉత్పత్తులు వస్తాయని పేర్కొన్నారు. అంతకుముందు ఆన్‌లైన్ ద్వారా పలువురికి పురస్కారాలను ప్రదానం చేశారు. నార్మ్ సంచాలకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Eenadu

हिन्दी मिलाप

# नार्म ने मनाया 46वाँ स्थापना दिवस



राजेन्द्र नगर स्थित राष्ट्रीय कृषि अनुसंधान प्रबंध अकादमी (नार्म) के 46वें स्थापना दिवस कार्यक्रम में उपस्थित मुख्य अतिथि आईसीएआर के उप महानिदेशक डॉ.आर.सी. अग्रवाल, निदेशक सीएच श्रीनिवास राव व अन्य।

**हैदराबाद, 1 सितंबर-(मिलाप ब्यूरो)** भारतीय कृषि अनुसंधान परिषद (आईसीएआर) राष्ट्रीय कृषि अनुसंधान प्रबंध अकादमी (नार्म) का 46वाँ स्थापना दिवस राजेन्द्र नगर स्थित परिसर में वर्चुअल और फिजिकल दोनों माध्यम से मनाया गया।

आज यहाँ आयोजित कार्यक्रम के मुख्य अतिथि आईसीएआर के उप महानिदेशक (शिक्षा) डॉ.आर.सी. अग्रवाल ने कहा कि विश्व बैंक ने राष्ट्रीय कृषि उच्चतर शिक्षा परियोजना (एनएएचईपी) के लिए निधि आवंटित की है जिसे आईसीएआर संस्थानों और राज्य कृषि विश्वविद्यालयों ने आपसी सहयोग से लागू किया है। इसके लिए विश्व बैंक ने काफी सराहना की है। उन्होंने कहा कि टीम वर्क से सफलता मिलती है। शोध प्रबंधक तथा रिसोर्स प्रबंधक राष्ट्रीय कृषि शोध एवं शिक्षण प्रणाली (एनएआरईएस) के अधीन अंतर संस्थाओं के सहयोग से संसाधनों का प्रभावी तरीके से उपयोग करें। उन्होंने कृषि और इससे संबंधित स्टार्टअप के कार्यों की सराहना करते हुए कहा कि गैर कृषि क्षेत्र वाले व्यक्ति इसका कटिबद्धता से उपयोग कर सफल हो रहे हैं। अवसर पर उन्होंने नार्म द्वारा विकसित किये गये कृषि-तकनीक पार्क और हर्बल गार्डन का उद्घाटन भी किया और कहा कि नार्म में इस प्रकार तकनीकी पार्क को तैयार कर सभी राज्यों के कृषि विश्वविद्यालयों के सामने उदाहरण प्रस्तुत किया है। उन्होंने अकादमी द्वारा चलायी जा रही गतिविधियों की सराहना करते हुए अवार्ड प्राप्त करने वालों को बधाई दी।

कार्यक्रम में सम्मानित अतिथि के रूप में आईसीएआर के अतिरिक्त महानिदेशक डॉ. सीमा जग्गी ने वर्चुअल माध्यम से भाग लेते हुए संस्थान की गतिविधियों की सराहना करते हुए कहा कि इन गतिविधियों से देश में कृषि शोध एवं शिक्षा के मानव संसाधन काफी मजबूत होंगे। उन्होंने राष्ट्रीय कृषि शोध एवं शिक्षण प्रणाली (एनएआरईएस) के विभिन्न स्टेकहोल्डरों के सहयोग से अधिक से अधिक शोध कार्य करने पर बल दिया। इससे पूर्व नार्म के निदेशक सीएच श्रीनिवास राव ने सभी का स्वागत करते हुए अकादमी की महत्वपूर्ण गतिविधियों में शोध और विभिन्न सामुदायिक कार्य जैसे क्यूआरटी, आरएसी, आईएमसी आदि सभी को जानकारी देते हुए अकादमी द्वारा दिये जा रहे मार्गदर्शन पर प्रकाश डाला।

अवसर पर नार्म के श्रेष्ठ क्षमता के लिए पांच वर्ग में पुरस्कार और वार्षिक श्रेष्ठ अवार्ड को सात विभिन्न वर्गो वैज्ञानिक, तकनीकी, प्रशासनिक, स्टाफ को सहयोग और युवा प्रोफेशनल वर्ग के अवार्ड प्रदान किये गये। इनमें नार्म के साथ जुड़े देशभर के नवोन्मेष किसानों के वर्ग में आंध्र प्रदेश के आई. प्रदीप कुमार, पंजाब के परमीत सिंह, यूपी के अनिल कुमार, इम्फाल के हेकुर्जुन प्रेमजीत मैतेई, मध्यप्रदेश के अंबिका प्रसाद पटेल, मिजोरम के लबाईकजुला राल्टे, महाराष्ट्र के इंदरजीत बलवीर सिंह, तमिलनाडु के डी. रंगनाथन, केरल के रेजिमोन जोसेफ व जी. गोपाल कृष्ण शर्मा, ओडिशा के दयाराम विशरम चौहान शामिल हैं। बेस्ट स्टार्टअप में एजीनेक्स्ट टेक्नोलॉजी एवं भारत रोहन एयरबोर्न इनोवेशन, उभरते हुए श्रेष्ठ एफपीओ में प्रगति युवा केन्द्र फार्मर प्रोड्यूसर कम्पनी एवं रामपुर कृषक फार्मर प्रोड्यूसर कम्पनी (एफपीओ) मीडिया के वर्ग में आंध्र ज्योति के वरिष्ठ रिपोर्टर भीमय्या एवं ईटीवी के सहायक मुख्य रिपोर्टर मल्लिक राम बसवाराजू, नार्म के वार्षिक क्षमता अवार्ड में श्रेष्ठ वैज्ञानिक का पुरस्कार डॉ.एस.के. सोयम, डॉ. भरत एस सोनटक्की एवं डॉ. रणजीत कुमार, प्रशासनिक वर्ग में पी. श्रीनिवासू एवं एम. श्रीधर, तकनीकी वर्ग में एन. प्रभाकर राव व एम. रवि, कौशल सहयोग में एम. सत्यनारायण, कैजुअल लेबर में टी. श्रीनिवास एवं आई. चंद्रम्मा, यंग प्रोफेशनल के द्वितीय वर्ग में शिवराम रेड्डी, इंद्रा देवी, आई. अरविंद, आर. वरप्रसाद, विशेष पहचान के वर्ग में डॉ.पी. कृष्णन, डॉ.ए. धंधापानी नरसिम्हा एवं दशकीय क्षमता (2010-21) के वर्ग में डॉ.के.एच. राव, डॉ.एम. बासित, डी. राजगोपाल राव, जी. राज रेड्डी, आई सत्यनारायण एवं अमृता को पुरस्कार प्रदान किये गये।





Posted at: Sep 1 2021 8:46PM

## NAARM celebrates its 46th Foundation Day

Hyderabad, Sep 1 (UNI) 46th foundation day of National Academy of Agricultural Research Management (ICAR-NAARM) was celebrated (both virtually and physically)at the Academy, Rajendranagar, here on Wednesday.

In his Chief guest address, Dr R.C. Aggarwal, DDG (Education), ICAR, said that the world-bank funded National Agricultural Higher Education Project (NAHEP), which has been implemented collaboratively by ICAR institutes and State Agriculture Universities has received highest appreciation from World Bank under the high category project in progress.

Teamwork is crucial for organizational success, and research managers and resource managers under NARES should take up inter-institutional collaborative projects for effective utilization of resources, he added.

He appreciated the agriculture and related start-ups which are taken up and successfully run by dedicated individuals from non-agri sector irrespective of their education background.He inaugurated agri-technology park and herbal garden developed by NAARM, and said that NAARM has set example for creating such demonstration technology parks across by all SAUs. He appreciated the activities and achievements of the academy, and congratulated the award winners and called upon the others to get motivated from the award winners.

Dr SeemaJaggi, ADG(HRD), ICAR, Guest of honour, virtually participated and commended the activities of the institute in capacity strengthening of human resources of Indian agricultural research and education.

She suggested taking up more research studies in collaboration with the various stakeholders of the national agricultural research and education system (NARES) in the country.

Earlier, in his welcome address NAARM Director Ch Srinivasa Rao highlighted the salient achievements of the academy in the areas of capacity building and research, and acknowledged the role of various committees like QRT, RAC and IMC for their guidance in enhanced performance of the Academy.

# వ్యవసాయ ఆధారిత రంగాల్లో నార్మ్ కృషి అమోఘం

**డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి):** వ్యవసాయరంగం, మానవ వనరుల అభివృద్ధి కోసం రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్) చేస్తున్న కృషి అభినందించదగినదని భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనర్(అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్) డాక్టర్ రాకేశ్ చంద్ర అగర్వాల్ అన్నారు. బుధవారం జరిగిన నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నార్మ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అగ్రి టెక్నాలజీ పార్కు, హెర్బల్ గార్డెన్‌లతోపాటు సివిల్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. నార్మ్ 50 సంవత్సరాలకు చేరేనాటికి దేశంలో అగ్రగామి సంస్థగా అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయాధారిత రంగాలలోని ప్రతిభావంతులైన యువతను, నిపుణులను నార్మ్ ప్రోత్సహిస్తున్న తీరు ఐసీఏఆర్ సంస్థలకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టిన నేషనల్ అగ్రికల్చరల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టుకు నార్మ్ నోడల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌గా గుర్తించబడిందన్నారు. సంవత్సర కాలంలో 12 వేలకు పైగా వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చామన్నారు. ఐసీఏఆర్ ఏడీజీ (హెచ్ఆర్‌డీ) డాక్టర్ సీమ బగ్గీ నార్మ్ చేపడుతున్న కార్యక్రమాలను వర్చువల్ విధానం ద్వారా మాట్లాడి అభినందించారు. నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్‌సీ అగర్వాల్

## పలువురికి అవార్డులు

నార్మ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, దినసరి కార్మికులు, రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న నిపుణులు, మీడియా ప్రతినిధులను ప్రశంసా పత్రాలు, మెమొంటోలతో సన్మానించారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్) డాక్టర్ ఆర్.సి. అగర్వాల్, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

- 'ఆంధ్రజ్యోతి' విలేకరి ఎ.భీమయ్యను ప్రశంసాపత్రం, మెమొంటోతో సన్మానించారు.

**Andhra Jyothi**

# నార్మ్‌లో 46 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



వేడుకల్లో మాట్లాడుతున్న డాక్టర్ రాకేష్ చంద్ర అగర్వాల్

రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : వ్యవసాయ రంగ, మానవ వనరుల అభివృద్ధి కోసం రాజేంద్రనగర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నార్మ్) చేస్తున్న కృషి అభినందగిందని భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్(అగ్రికల్చర్ ఎడ్యుకేషన్) డాక్టర్ రాకేష్ చంద్ర అగర్వాల్ అన్నారు. బుధవారం జరిగిన నార్మ్ 46 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ ఆధారిత రంగాల్లో, నార్మ్‌లో పని చేస్తూ ప్రతిభావంతులైన వారిని గుర్తించి సన్మానించడం సంతోషకరమన్నారు. అవార్డులు తీసుకున్న వారిలో మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తుందని ప్రస్తుత పరిస్థితుల్లో ఐసీఏఆర్ చేస్తున్న కృషి, నార్మ్ 46 సంవత్సరాల ప్రగతి దేశ వ్యవసాయ రంగ పాలసీలను తీర్చిదిద్దడంలో ఎంతగానో గొప్ప పాత్ర పోషించిందన్నారు. నార్మ్ 50 వసంతాలకు చేరే నాటికి దేశంలో అగ్రగామి సంస్థగా అభివృద్ధి చెందాలన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**Surya**

# నూనె గింజల సాగు మరింత పెరుగాలి

## ■ ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ రమేశ్ చందర్ అగర్వాల్

వ్యవసాయ యూనివర్సిటీ , సెప్టెంబర్ 1 : దేశంలో నూనె గింజల సాగు మరింత పెరుగాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ రమేశ్ చందర్ అగర్వాల్ అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి మానవ వనరులు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ( నార్మ్ ) చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బుధవారం నార్మ్ వ్యవస్థాపక దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. దేశంలో ప్రస్తుతం రూ .70 వేల కోట్ల విలువ చేసే వివిధ వంట నూనెలను దిగుమతులు చేసుకుంటున్నట్లు చెప్పారు. దిగుమతిని తగ్గించేందుకు నిరుపయోగంగా ఉన్న 26 మిలియన్ హెక్టార్ల భూమిలో నూనె గింజల సాగు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నార్మ్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడాది కాలంలో నార్మ్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయ విద్య, శిక్షణ, పరిశోధన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు .కార్యక్రమంలో ఏడీజీ(హెచ్ఆర్డీ) డాక్టర్ సీమబగ్గీ తదితరులు పాల్గొన్నారు.



**Namaste Telangana**

## వ్యవసాయ రంగంలో

# నార్మ్ చేస్తున్న కృషి అభినందనీయం



-డి డి జి డాక్టర్ రాకేష్ చంద్ర అగర్వాల్

**రాజేంద్రనగర్,(సిఎస్ఎస్ఐ):** వ్యవసాయ రంగ మానవ వనరుల అభివృద్ధి కోసం రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ (నార్మ్) చేస్తున్న కృషి అభినందనీయమని భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఎ.ఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చర్ ఎడ్యుకేషన్) డాక్టర్ రాకేష్ చంద్ర అగర్వాల్ అన్నారు. బుధవారం నార్మ్ లో జరిగిన 46వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఐ సి ఎ ఆర్ చేస్తున్న కృషి , నార్మ్ 46 సంవత్సరాలు ప్రగతి దేశ వ్యవసాయ రంగ పాలసీలను తీర్చిదిద్దడంలో ఎంతగానో గొప్ప పాత్ర అన్నారు. నార్మ్ 50 వసంతాలకు చేరేనాటికి దేశంలో అగ్రగామి సంస్థగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అందుకోసం ఇప్పటినుంచి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కోరారు. నార్మ్ లో చేపట్టిన విధంగా టెక్నాలజీ పార్కులను వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 20న వైస్ ఛాన్సలర్ ల సమావేశాలు ఉన్నాయని, ఆ సమయంలో దేశంలోని వైస్ ఛాన్సర్ లందరూ నార్మ్ ను తిలకించే లో ఏర్పాట్లు చేస్తానన్నారు. దేశంలో చాలామంది వ్యవసాయ పట్టభద్రులు కాకపోయినా వ్యవసాయ ఆధారిత రంగాలలో ప్రావీణ్యం సాధించారని వారి సేవలను గుర్తించి వాడుకోవాలని అన్నారు. సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి సంస్థ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అగర్వాల్ కోరారు.సమావేశంలో పాల్గొన్న నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ అ సంస్థలో అనేక కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయ విద్య శిక్షణ పరిశోధన తదితర కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేశామని చెప్పారు. దేశంలో సుమారు 70 వేల కోట్ల విలువచేసే నూనె దిగుమతులు చేసుకుంటుందని దాన్ని తగ్గించడానికి దేశంలో మిగులు గా ఉన్నా 26 మిలియన్ హెక్టార్ల భూమిలో నూనె గింజల పంట సాగును చేపట్టడానికి రోడ్ మ్యాప్ తయారు చేయవలసిన అవసరం ఉందని దానిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ ఆధారిత రంగాలలో, మీడియా రంగాలలో పని చేస్తున్నా ప్రతిభావంతులను గుర్తించి సన్మానించారు. ప్రింట్ మీడియా రంగంలో అంధ్రజ్యోతి విలేకరి భీమయ్య ,ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో మల్లిక్ రామ్ లను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందించారు.

**Prajapaksham**

# ఘనంగా నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవం



**రాజేంద్రనగర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఆకాడమీ ఆఫ్ అక్రగికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్) 46వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభావంతులైన పలువురిని సన్మానించి అవార్డులు అందజేశారు.

**Vaartha**

स्वतंत्र वार्ता मेरा हैदराबाद
गुरुवार, 2 सितंबर, 2021 3

# संगठनात्मक सफलता के लिए टीम वर्क महत्वपूर्ण : डॉ. अग्रवाल

## नार्म का 46वां स्थापना दिवस समारोह आयोजित

हैदराबाद, 1 सितंबर (स्वतंत्र वार्ता)। राष्ट्रीय कृषि अनुसंधान प्रबंधन अकादमी (आईसीएआर-एनएएआरएम) का 46वां स्थापना दिवस राजेंद्रनगर स्थित अकादमी परिसर में मनाया गया।

मुख्य अतिथि डॉ. आरसी अग्रवाल, डीडीजी (शिक्षा), आईसीएआर, ने कहा कि विश्व बैंक द्वारा वित्त पोषित राष्ट्रीय कृषि उच्च शिक्षा परियोजना (एनएएचईपी), जिसे आईसीएआर संस्थानों और राज्य कृषि विश्वविद्यालयों द्वारा सहयोग से लागू किया गया है, को विश्व बैंक से उच्च श्रेणी की परियोजना के तहत सबसे अधिक सराहना मिली है। उन्होंने कहा कि संगठनात्मक सफलता के लिए टीम वर्क महत्वपूर्ण है, और एनएआरईएस के तहत अनुसंधान प्रबंधकों और संसाधन प्रबंधकों को संसाधनों के प्रभावी उपयोग के लिए अंतर-



संस्थागत सहयोगी परियोजनाएं शुरू करनी चाहिए। उन्होंने कृषि और संबंधित स्टार्ट-अप की सराहना की, जिन्हें गैर-कृषि क्षेत्र के समर्पित व्यक्तियों द्वारा उनकी शिक्षा पृष्ठभूमि के बावजूद सफलतापूर्वक चलाया और चलाया जाता है। उन्होंने नार्म द्वारा विकसित कृषि-प्रौद्योगिकी पार्क और हर्बल उद्यान का उद्घाटन किया और कहा कि नार्म ने सभी एसएयू द्वारा इस तरह के प्रदर्शन प्रौद्योगिकी पार्क बनाने के लिए उदाहरण स्थापित किया है। उन्होंने अकादमी की गतिविधियों और उपलब्धियों की सराहना की और पुरस्कार विजेताओं को बधाई दी और अन्य लोगों से पुरस्कार विजेताओं से प्रेरित होने का आह्वान किया।

डॉ. सीमा जग्गी, एडीजी (एचआरडी), भाकृअनुप, सम्मानित अतिथि ने वस्तुतः भाग लिया । इस अवसर पर, पांच श्रेणियों के तहत नार्म दशक के सर्वश्रेष्ठ प्रदर्शन पुरस्कार और वैज्ञानिक, तकनीकी, प्रशासनिक, सहायक स्टाफ और युवा पेशेवर श्रेणियों में सात विभिन्न श्रेणियों के तहत वार्षिक सर्वश्रेष्ठ पुरस्कारों की घोषणा की गई और उन्हें सम्मानित किया गया। डॉ. जी. वेंकटेश्वरलू, संयुक्त निदेशक, नार्म ने धन्यवाद प्रस्ताव रखा।

**Swatantra Vaartha**

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM

# 'నార్మ్' కృషి అభినందనీయం

**46వ వ్యవస్థాపక దినోత్సవంలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాకేశ్‌చంద్ర అగర్వాల్**



**రాజేంద్రనగర్(హైదరాబాద్):** వ్యవసాయరంగంలో మానవ వనరుల అభివృద్ధి కోసం వ్యవసాయ నిర్వహణ, పరిశోధన కేంద్రం జాతీయ అకాడమీ (నార్మ్) చేస్తున్న కృషి అభినందనీయమని భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేశ్‌చంద్ర అగర్వాల్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లో బుధవారం జరిగిన నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో వ్యవసాయరంగ విధానాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో నార్మ్ ఎంతగానో కృషి చేసిందన్నారు. వివిధ రంగాల్లోని ప్రతిభావంతులైన యువతను, రైతులను, యువనిపుణులను నార్మ్ ప్రోత్సహిస్తున్న తీరు ఐసీఏఆర్ వంటి సంస్థలకు స్ఫూర్తి కావాలన్నారు. నార్మ్ సంచాలకుడు డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ..దేశంలో మిగులుగా ఉన్న 26 మిలియన్ హెక్టార్ల భూమిలో నూనె గింజల పంటసాగును చేపట్టడానికి ప్రణాళికలు తయారు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నార్మ్‌లో పనిచేస్తున్న ప్రతిభావంతులను సన్మానించి వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్ ఏడీజీ(హెచ్ఆర్‌డీ) డాక్టర్ సీమ బగ్గీ, నార్మ్ సంయుక్త సంచాలకుడు డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

**Saakshi**

UNI News

Bengal Warriors newed spirit, said Pardeep Narwal. preparatory camp under Igor Stimac owing to

# NAARM 46TH FOUNDATION DAY CELEBRATIONS

Hyderabad, Sep 1 (PIB) 46th foundation day of National Academy of Agricultural Research Management (ICAR-NAARM) was celebrated (both virtually and physically)at the Academy, Rajendranagar, Hyderabad on Sept. 2021.

The Chief guest,Dr R.C. Aggarwal, DDG (Education), ICAR, said that world-bank funded National Agricultural Higher Education Project (NAHEP), which is been implemented collaboratively by ICAR institutes and State Agriculture Universities has received highest appreciation from World Bank under high category project in progress. Team work is crucial for organizational success, and research managers and resource managers under NARES should take up inter-institutional collaborative projects for effective utilization of resources, he added. He appreciated the agriculture and related start-ups which are taken up and successfully run by dedicated individuals from non-agri sector irrespective of their education background.He inaugurated agri-technology park and herbal garden developed by NAARM, and said that NAARM has set example for creating such demonstration technology parks across by all SAUs. He appreciated the activities and achievements of the academy, and congratulated the award winners and called upon the others to get motivated from the award winners.

Dr.SeemaJaggi, ADG(HRD), ICAR, Guest of honour, virtually participated and commended the activities of the institute in capacity strengthening of human resources of Indian agricultural research and education. She suggested to take up more research studies in collaboration with the various stakeholders of national agricultural research and education system (NARES) in the country.

Earlier, Ch. Srinivasa Rao, Director,welcomed all the guests and highlighted the salient achievements of the academy in the areas of capacity building and research, and acknowledged the role ofvarious committees like QRT, RAC and IMC for their guidance in enhanced performance of the Academy.



On the occasion, NAARM decadal best performanceawards under five categories and annual best awards underseven different categories in scientific, technical, administrative, supporting staff and young professional categories were announced and honoured. Under the external awards categories, innovative farmers from across the India having close linkage with NAARM, Start-ups who graduated from NAARM and have made a significant impact, FPOs who were trained from NAARM and have made a significant impact and print and electronic media who had active engagement with NAARM were also felicitated on the occasion. (Detailed list is enclosed)

The program was broadcast on various online streaming platforms where in former Directors of NAARM, Directors of various ICAR Institutes, faculty, scientists, technical and administration staff of the academy participated. Dr. G.Venkateswarlu, Joint Director, NAARM proposed vote of thanks.

# ETV


ఆంధ్ర ప్రదేశ్
ఊహాశక్తే..
ఆవిష్కరణకు మూలం
/etvandhrapradesh /etvandhraprades /etvandhrapradesh ap.etv.co.in
లైవ్ అప్‌డేట్స్ కోసం Subscribe చేయండి
0:01 / 4:41


హైదరాబాద్‌లో ఐసీఏఆర్–నార్మ్ 46వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
ఆంధ్ర ప్రదేశ్
ICAR- NAARM 46th
FOUNDATION DAY
BHARAT
BIOTECH
Dr. Krishna Ella
Chairman & Managing Director
/etvandhrapradesh /etvandhraprades /etvandhrapradesh ap.etv.co.in
లైవ్ అప్‌డేట్స్ కోసం Subscribe చేయండి
0:42 / 4:41




#EtvAndhraPradesh #LatestNews #NewsOfTheDay

హైదరాబాద్‌లో ICAR-NAARM 43వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు | NAARM Celebrated its 46th Foundation Day

694 views • 1 Sept 2021 | 0 | 0 | SHARE

ETV Andhra Pradesh
4.22M subscribers

ఆవిష్కరణ మూలం తరగతి గదుల్లో కన్నా...మానవ మస్తిష్కంలో ఉద్భవిస్తుందని.. మన ఊహా శక్తే ఆవిష్కరణకు ప్రాణం పోస్తుందని భారత్ బయోటెక్ వ్యవస్థాపక ఛైర్మన్ , ఎండీ కృష్ణా ఎల్లా అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ 46వ ఫౌండేషన్ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో కృష్ణా ఎల్లా కీలకోపన్యాసం చేశారు. జనరిక్ వ్యాక్సిన్లు అభివృద్ధి చేసే భారత్... నేడు గ్లోబల్ వ్యాక్సిన్ తయారీదారుగా ఎదిగిందని కృష్ణా ఎల్లా చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో ఇన్నోవేషన్ లో భారత్ టాప్ 5వ స్థానానికి ఎగబాకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

https://www.youtube.com/watch?v=IGefWm6mD1s